క్లుప్తంగా

బియ్యం అందజేత



మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగిడి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సుదాటి సుగుణాకర్‌రావు పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 25కేజీల బియ్యం నగదు అందజేశారు. ఆయన వెంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నర్సరీ పరిశీలన



పలిమెల: పలిమెల మండలంలోని పంకెన పంచాయతీ పరిధిలోని నర్సరీని గురువారం ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పట్టాలన్నారు. నిత్యం మొక్కలను పర్యవేక్షించాలన్నారు. మొక్కలు హరితహారం సమయానికల్లా ఎదిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా మొక్కలు మొలవకుండా ఉన్న బ్యాగుల్లో మళ్లీ గింజలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



టేకుమట్ల: టేకుమట్ల, రామకిష్టాపూర్ (టి) గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెరుమాండ్ల క్రాంతి, ప్రధానకార్యదర్శిగా కొడగాని నవీన్, కోశాధికారిగా కట్ల సదయ్య, ఉపాధ్యక్షులుగా అచ్చె నిరంజన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు క్రాంతి మా ట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ట్రాక్టర్ యూనియన్ కమిటీ స భ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ సునితరఘు, మాజీ సర్పంచ్ సరోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు బందెల శ్రీను, మహేందర్, రాజయ్య, నరేష్, బాలయ్య, రాజేందర్, ఐలయ్య, మల్లేష్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందించాలి

ములుగురూరల్: మండలంలోని పత్తిపల్లి గ్రామంలో ప్రమాదవ శాత్తు తాటిచెట్టుపై నుంచి మృతి చెందిన బుర్ర ఐలయ్యగౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో మృతదేహం వద్ద గురువారం నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికులు చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు కింద పడి పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద దిక్కుని కోల్పోయిన మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేసియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

సీఐని కలిసిన నాయకులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి సీఐగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నరేష్‌ను జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. యాదవ సంఘం ఉపాధ్యక్షుడు పెంట సదానందం, నాయకులు బుర్ర సదానందం గౌడ్, కటుకోజుల రాజు, నలిగేటి సతీష్, సెగ్గం దినేష్, మధన్‌మోహన్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

చిట్యాల: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సీఐ వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐ వేణుచందర్ హాజరై మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయని అన్నారు. ఈ ప్రభావం ప్రైవేటు, ప్రభుత్వ కళాశాల, పాఠశాలలపై పడుతుందని అన్నారు. అలా కాకుండా విద్యార్థులు చక్కటి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని కోరారు. డ్రగ్స్ వాడకం మూలంగా వారి జీవితం అంధకారం అవుతుందని సరదాగా మొదలయ్యే ఈ అలవాటు చివరికి బానిసగా మారుతుందని అన్నారు. మాదకద్రవ్యాలను నివారణ కోసం ప్రతి కాలేజీలో ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో ఒక పోలీస్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాలలోని విద్యార్థి, అలాగే ఒక పేరెంట్‌ను నియమించడం జరుగుతుందని అన్నారు. ఈ కమిటీ ఎప్పటికప్పుడు పోలీస్ ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, దీంతో విద్యార్థులు మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఎస్సై జంగిలి రమేష్, పోలీస్ సిబ్బంది సిద్దార్థ, లాల్‌సింగ్. లింగన్న, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న సీఐ వేణుచందర్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మొగుళ్లపల్లి: వాహనాదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ వేణుచందర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. రోడ్డుపైన వాహనాలను నిలుపొద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడుపొద్దని హెచ్చరించారు. మూలమలుపు వద్ద వాహనాలను జాగ్రత్తగా నడుపాలని తెలిపారు. ఎస్సై మాధవ్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మహదేవపూర్: కుష్టు వ్యాధి నిర్మూలించాలని డాక్టర్ సుష్మిత అన్నారు. మండలంలోని బొమ్మపూర్ జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూళనలో భాగంగా గురువారం విద్యార్థులతో పతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమ్రాన్, లెప్రసి నోడల్ అధికారి రాజరామునయ్య, ప్రధానోపాధాయుడు శంకరయ్య, ఏఎన్ఎం సుశీల, తిరుపతమ్మ, ఉపాధ్యాయులు సారంగపాణి, రవీందర్, మనోజ్, రామకృష్ణ, దేవేందర్, రజిత, ఆశ కార్యకర్త స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకు, పే స్కేలు అమలు చేయడంపై తెలంగాణ ఉపాధిహామీ ఉద్యోగుల సంఘం జిల్లా జాక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం జయశంకర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జాక్ చైర్మన్ జమీర్ పాషా, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మంజుల దేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నితిన్, ఉద్యోగులు మంగిలాల్, నాగేంద్ర, షఫి. శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

కాటారం: సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయిస్తూ కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారంపేట, గుమ్మాళ్లపల్లి జీపీలకు వెటర్నిటి డాక్టర్ అభిషేక్, అంకుషాపూర్, బయ్యారం జీపీలకు డిస్ట్రిక్ కోపరేటివ్ అధికారిణి శైలజ, చిద్నెపల్లి, ప్రతాపగిరిలకు ఎంపీపీ ఉపేంద్రయ్య, చింతకాని, ఇబ్రహీంపల్లిలకు డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, దామెరకుంట, గుండ్రాత్‌పల్లికి ఏఈ రాజశేఖర్, గంగారం, ధన్వాడకు ఎంపీడీఓ శంకర్, నస్తూర్‌పల్లి, మద్దులపల్లి ఏఈ కల్యాణ్, జాదారావుపేట, వీరాపూర్‌కు ఏఓ రామకృష్ణ, కాటారం ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు, కొత్తపల్లికి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గోవర్ధన్, మేడిపల్లికి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రవిశంకర్, ఒడిపిలవంచ, ధర్మాసాగర్‌కు వెటర్నిటి డాక్టర్ రాకేశ్, రేగులగూడెం, శంకరాంపల్లిలకు తహసీల్దార్ నాగరాజు, విలాసాగర్‌కు ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం: మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. మాదారం, జీలపల్లి శివరాజం, మహబూబ్‌పల్లికి సీహెచ్ యాకయ్య, మహాముత్తారానికి ఎ వెంకటేశ్వర్‌రావు, నల్లగుంటమీనాజీపేటకి కనూరుద్దీన్, నర్సింగాపూర్, గండికామారానికి శ్రీకాంత్, నిమ్మగూడెం, బోర్లగూడెం,యత్నారానికి యం శ్రీనివాస్ రావు, పోలారం, ములుగుపల్లికి శ్రీనివాస్, రెడ్డిపల్లి, కనుకునూర్, సింగంపల్లికి పెద్ది ఆంజనేయులు, సింగారం, స్థంబంపల్లి(పీకే), రేగులగూడెంకు యం రమేష్‌బాబు, స్థంబంపల్లి(పీపీ),కొర్లకుంట,వజినపల్లికి సందీప్, యామన్‌పల్లి, ప్రేమ్‌నగర్, పెగడపల్లికి కే సతీష్ ప్రత్యేకాధికారులుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.

మల్హర్: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 8 మంది ప్రత్యేకాధికారులను నియమిస్తూ జిల్లా అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్సాపల్లి, నాచారానికి హరిత(ఆర్‌డబ్ల్యూస్, చిన్నతూండ్ల, మల్లారానికి ఏఓ సుధాకర్, దుబ్బపేట, వల్లెకుంటకు ఎంపీఓ విక్రమ్‌కుమార్, ఎడ్లపల్లి, కొయ్యూరుకు పీఆర్ఏఈ అశోక్‌కుమార్, కొండపేట, ఇప్పలపల్లికి డిప్యూటీ తహసీల్దార్ ఎస్ శ్రీనివాస్, ఆడ్వాలపల్లి, పెద్దతూండ్లకు ఎంపీడీఓ నరసింహమూర్తి, రుద్రారం, మల్లెంపల్లికి తహసీల్దార్ శ్రీనివాస్, తాడిచర్లకు డీఎఫ్ఓ అవినాష్‌లను నియమించారు.

మహదేవపూర్: మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మహదేవపూర్‌కు డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్, కాళేశ్వరం, మెట్‌పల్లికి తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎలికేశ్వరానికి ఎంపీడీఓ రవీంద్రనాథ్, బొమ్మపూర్, బ్రహ్మనపల్లికి డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, అంబట్‌పల్లి, పెద్దంపేటకు అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారి సమ్మయ్య, బెగ్లూర్, సూరారానికి ఎంపీఓ ప్రసాద్, అన్నారం, చంద్రుపల్లికి ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ వినయ్, కుదురుపల్లి, ఎడపల్లికి పంచాయతీరాజ్ ఏఈ రవీందర్, పల్గుల, మద్దులపల్లికి పశువైద్యాధికారి మల్లేష్, రావల్లికోట, ఎనుకపల్లికి ఇరిగేషన్ ఏఈఈ శిరీష్‌ను నియమించారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన నాయకులు



మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్‌తో నాయకులు

మహాముత్తారం: హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నజీర్‌ఖాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోను పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బౌతు రాజేందర్, యూత్ నాయకుడు గావిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

మహాముత్తారం: ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధాన వైఫల్యాలకు నిరసనగా ఇచ్చిన బందును జిల్లాలో విజయవంతంచేయాలని గురువారం మండలకేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు మల్లయ్య, గడ్డం రాజయ్య, ముక్కెర చంద్రయ్య, వేముల రఘు, బైరవేని లక్ష్మయ్య, గందె లక్ష్మయ్య, దూలం చెంద్రయ్య, వేములవాడ సత్యం ,ముక్కెర లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

అధికారులు అందుబాటులో ఉండాలి

పలిమెల: ప్రత్యేక అధికారులు అందుబాటులో ప్రజలకు ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పలిమెల గ్రామ పంచాయతీ, పాఠశాల, నర్సరీలను గురువారం ఎంపీడీఓ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన విద్యాభోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పంచాయతీ కార్యాలయంను సందర్శించి రికార్డులు పరిశీలించారు. అలాగే గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నర్సరీని సందర్శించి మొక్కలకు సరిగ్గా నీళ్లు పట్టి సకాలంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ సుమన్

చిట్యాల: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని తహసీల్దార్ సుమన్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పట్టభద్రులు ఓటు హక్కును అప్‌లైచేసుకోవాలని తెలిపారు. ఈనెల 6 వరకు అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర వెంకటేష్ గౌడ్, గజనాల రవీందర్, గుర్రపు తిరుపతి గౌడ్, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చుకలపై విద్యార్థుల ప్రేమ

టేకుమట్ల: ఆపదలో ఉన్న పిచ్చుక పిల్లలను కాపాడి, పక్షి పిల్లలపై ప్రేమను కనబర్చారు విద్యార్థులు. వివరాలు ఇలా ఉన్నాయి.. టేకుమట్ల మండలంలోని వెలిశాల నవచైతన్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ఓ చెట్టుపై ఉన్న పిచ్చుక గూడను కోతి తెంచి కింద పడేయడంతో గూడులో ఉన్న మూడు పిచ్చుక పిల్లలలో ఒకటి మృతి చెందగా మరో రెండు బతికి ఉన్నాయి. దాంతో అక్కడే ఉన్న విద్యార్థులు పక్షి గూడును గడ్డి పరకలతో సరి చేసి, రెండు పిచ్చుక పిల్లలను అందులో వేసి ఉపాధ్యాయులు రాం మధు, నారాయణల సాయంతో మళ్లా చెట్టు కొమ్మకు ఏర్పాటు చేయడంతో తల్లి పిచ్చుక తన పిల్లల వద్దకు చేరుకుంది. ఆ దృశ్యాన్ని చూసిన పిల్లలు ఆనందంతో మురిసిపోయారు.



పిల్లలు చేసిన పక్షి గూడును చెట్టుకు అమర్చుతున్న ఉపాధ్యాయుడు

విద్యార్థులకు స్పెల్లింగ్, డ్రామా పోటీలు

కాటారం: ఆంగ్ల భాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మండల స్థాయిలో ఆంగ్లభాష స్పెల్లింగ్, డ్రామా పోటీలను నిర్వహించారు. డ్రామా విభాగంలో మొదటి స్ట్రీమ్‌లో ధన్వాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనస్విని, రక్షిత, రష్మిత, స్నేహా, సాయి వర్షిత ప్రథమ స్థానంలో నిలిచారు. స్పెల్లింగ్ మొదటి స్ట్రీంలో జెడ్పీహెచ్ఎస్ కాటారానికి చెందిన సునీల్ ప్రథమ స్థానంలో నిలవగా రెండవ స్ట్రీమ్‌లో గంగారం మాడల్ స్కూల్‌కు చెందిన స్థాన ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ మోడల్ సర్వసభ్య సమావేశం

మహదేవపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత(బాలికల) పాఠశాలలో ప్లాస్టిక్ రహిత మేడారం జాతర అనే అంశంపై విద్యార్థినులతో జిల్లా పరిషత్ మోడల్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి హాజరై విద్యార్థులు నిర్వహించిన సమావేశాన్ని తిలకించారు. విద్యార్థినులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో పాల్గొనే ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ ప్లాస్టిక్ నిషేధంతో పాటు తడి పొడి చెత్త విధానాన్ని పాటించాలని, పర్యావరణానికి హాని జరుగకుండా జాతర చేసుకోవాలని తీర్మానం చేశారు. రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయిలో సైన్స్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థునులకు డీఎస్పీ రూ.పదివేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొన్నారు.



మోడల్ జిల్లా పరిషత్ సమవేశంలో విద్యార్థులు

పాలకవర్గ సభ్యులకు సన్మానం



వల్లెకుంటలో సర్పంచ్ రమేష్‌ను సన్మానిస్తున్న కార్యదర్శి నరేష్



కాళేశ్వరంలో..

మల్హర్: సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలంలో ముగియడంతో మండలంలోని అన్సాన్‌పల్లి, నాచారం, వల్లెకుంట, దుబ్బపేట, కొయ్యూరు గ్రామాల్లో గురువారం ఘనంగా వీడ్కోలు సన్మాన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులను కార్యదర్శులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలలో సర్పంచ్‌లు జగన్‌నాయక్, రామయ్య, రమేష్, ప్రమీల, లింగమూర్తి, వార్డు సభ్యులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: గ్రామపంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్, పాలకవర్గం, సిబ్బంది ప్రతి ఒక్కరి పాత్ర కీలకమే అని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గం సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీటీసీలు జాడి మహేశ్వరీ, మహేశ్ రవీందర్‌రావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం

కాళేశ్వరం: కాళేశ్వరం ప్రజలకు సర్పంచ్‌గా సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలందరికి రుణపడి ఉంటానని సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్‌రెడ్డి అన్నారు. సర్పంచ్ పదవీకాలం ముగిసిన సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది, పాలకవర్గం సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలుగా ప్రతి పనిలో వెన్నంటి ఉన్న గ్రామ పెద్దలకు, అధికారులకు, పాలకవర్గానికి, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ పాలకవర్గం సభ్యులతో పాటు పారిశుధ్య కార్మికులను, పంచాయతీ ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. వారి వెంట ఎంపీటీసీ రేవెల్లి మమత, కార్యదర్శి సత్యానారయణ, దేవస్థానం ధర్మకర్త కామిడి రాంరెడ్డి, నాయకులు గందెసిరి సత్యనారాయణ, శనిగరం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసిన నాటు వేసినట్టే..!

- వైరస్ సోకి కుళ్లిపోతున్న వరి
- మళ్లీ నాటు వేస్తున్న రైతులు

గోవిందరావుపేట: మండలంలో రైతులు ఎక్కువగా వరి పంటను పండిస్తారు. మండల కేంద్రంలోని చల్వాయి గ్రామ శివారులో సుమారుగా 20 మంది రైతులు వారి బోర్ల కింద యాసంగి వరినాట్లు వేశారు. నాటు వేసి 20 రోజులు గడిచిన ఇంక పంటకు వైరస్ సోకి దుబ్బు కూడా చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిక్కుతోచని స్థితిలో రైతులు మళ్లీ ట్రాక్టర్‌తో దమ్ము చేయించి నాట్లు వేస్తున్నారు. దీంతో ఎకరాకు రూ.10 వేలు అదనంగా ఖర్చు వస్తుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి సాగులో ఇలాంటి రోగాలు తాము ఎప్పుడు కూడా చూడలేదు అని వాపోతున్నారు. నాటు వేసి 20 రోజులు గడిచింది, ఇప్పటికి రెండు సార్లు ఎరువులు చల్లాం అయిన ఫలితం లేదని తెలుపుతున్నారు. నాటు వేసిన 20 రోజులకు వరి వంగడం చాలా దుబ్బు చేసి వేరు కాండం చాలా పిలకలతో వంగడం గట్టిగా తయరు అయ్యేదని ఇప్పుడు వేసిన నాటు వేసినట్టే కుళ్లీ పోతుందని వాపోతున్నారు. ఈ వ్యాధి ఏమిటో సంబంధిత అధికారులు పరిశీలించి తగిన ఎరువులు, పురుగు మందులు రైతులకు అందజేయాలి అని రైతులు అధికారులను కోరారు. ధైర్యం చేసి మళ్లీ నాట్లు వేసిన ధాన్యం దిగుబడి వస్తుందో రాదో అని రైతులు దిగులు చెందుతున్నారు.



నాటు వేసిన పొలాన్ని ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల ఆవరణలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శనిగరపు రమేష్ ఆవిష్కరించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చెల్పూర్ శర్మ జిల్లా బాధ్యులు వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.